దంపతుల దుర్మరణం


మృతుడు వెంకటశివారెడ్డి


జయమ్మ మృతదేహం

గోరంట్ల: ఐచర్ వాహనం ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న వృద్ధదంపతులు దుర్మరణం పాలయ్యారు. పోలీసులు తెలిపిన మేరకు... గోరంట్ల మండలం మలసముద్రం గ్రామానికి చెందిన దంపతులు వెంకటశివారెడ్డి (65), జయమ్మ (62) గురువారం ఉదయం అమడగూరు మండలం కంచినగారిపల్లిలో బంధువుల ఇంట జరిగిన శుభకార్యానికి హాజరయ్యారు. వేడుక ముగియగానే ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యంలో గౌనివారిపల్లి సమీపంలోకి చేరుకోగానే గోరంట్ల నుంచి కదిరి వైపు వెళుతున్న ఐచర్ వాహనం ఢీకొంది. ఘటనలో రోడ్డుపై పడిన దంపతులు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న బంధువులు, కుటుంబసభ్యులు అక్కడకు చేరుకుని భోరున విలపించారు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయం


గందోడివారిపల్లిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

తనకల్లు: పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కురమోళ్లపల్లి, మార్పురివాండ్లపల్లి, రాగినేపల్లి, నల్లంవాండ్లపల్లి, సింగిరివాండ్లపల్లి, గందోడివారిపల్లి గ్రామాలలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రతి కుటుంబానికి జరిగిన లబ్ధిని వివరించారు. అనంతరం సమస్యలపై ఆరా తీశారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని మార్పురివాండ్లపల్లి, రాగినేపల్లి వాసులు కోరారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చారన్నారు. జగనన్నకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చంద్రబాబు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలు మరోమారు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచులు శ్రీనివాసులు, సురేష్‌కుమార్‌రెడ్డి, కో- ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, అగ్రిబోర్డు అధ్యక్షుడు కొండా మల్లికార్జున, నాయకులు శ్రీనివాసులనాయుడు, శ్రీహరిరెడ్డి, దొరస్వామి, విజయ్‌శేఖర్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

ధర్మవరం చైర్‌పర్సన్‌గా కాచర్ల లక్ష్మి


కాచర్ల లక్ష్మిని అభినందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం అర్బన్: ధర్మవరం మున్సిపల్ చైర్‌పర్సన్‌గా చేనేత వర్గానికి చెందిన కాచర్ల లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సమక్షంలో చేపట్టిన నూతన చైర్‌పర్సన్ ఎన్నికకు అధికారిగా (ప్రిసైడింగ్ ఆఫీసర్) ఆర్డీఓ తిప్పేనాయక్ వ్యవహరించారు. మొత్తం 40 మంది కౌన్సిలర్లకు గాను ఏడుగురు గైర్హాజరయ్యారు. 6వ వార్డు కౌన్సిలర్ కాచర్ల లక్ష్మిని చైర్ పర్సన్ అభ్యర్థిగా 15వ వార్డు కౌన్సిలర్ కుండా చౌడయ్య ప్రతిపాదించగా 11వ వార్డు కౌన్సిలర్ అత్తర్ జిలాన్‌బాషా బలపరిచాడు. కౌన్సిలర్లందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ఆమెకు ధ్రువీకరణ పత్రాన్ని ఆర్డీఓ తిప్పేనాయక్ అందజేసి, చైర్‌పర్సన్‌గా ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమెకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి, అభినందించారు. కౌన్సిలర్లందరినీ సమన్వయం చేసుకుంటూ పట్టణాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మాజీ చైర్‌పర్సన్ లింగం నిర్మల సేవలను కొనియాడారు. నూతన చైర్ పర్సన్ మాట్లాడుతూ.. శుక్రవారం ఉదయం 8 గంటలకు శివానగర్‌లోని శివాలయంలో ప్రత్యేక పూజల అనంతరం అక్కడి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకూ చేపట్టనున్న ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆమెను మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, వైస్ చైర్మన్ పెనుజూరు నాగరాజు, వార్డు సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు ఘనంగా సన్మానించారు.

'ఉపాధి' ద్వారా పండ్ల తోటలు సాగు చేయండి

- పీడీ రామాంజనేయులు

ధర్మవరం రూరల్: ఉపాధి హామి పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేస్తోందని పీడీ రామాంజనేయులు అన్నారు. తుమ్మల, సుబ్బరావుపేట గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పండ్ల తోటల పెంపకం పనులను గురువారం ఆయన పరిశీలించారు. ధర్మవరం మండలంలో ఇప్పటి వరకు 150 ఎకరాలలో పండ్ల తోటలను సాగు చేసుకునేందుకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు మామిడి, దానిమ్మ, కొబ్బరి, చీనీ, నేరేడు, జామ, డ్రాగన్‌ఫ్రూట్, గులాబీ, గుండుమల్లే సాగుకు ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు ఉపాధి పథకం ఏపీఓను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ అనీల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

రెగ్యులర్ తహసీల్దార్‌గా నటరాజ్



కదిరి అర్బన్: కదిరి ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా ఉన్న నటరాజ్ పూర్తి స్థాయి తహసీల్దార్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. కదిరికి కొన్ని నెలలుగా రెగ్యులర్ తహసీల్దార్ లేకపోవడంతో బుక్కపట్నం తహసీల్దార్ నటరాజ్‌ను కదిరికి ఇన్‌చార్జ్‌గా నియమించిన విషయం తెలిసిందే. పూర్తిస్థాయి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన నటరాజ్‌ను కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

వైస్ ఎంపీపీగా రాములమ్మ ప్రమాణ స్వీకారం


వైస్ ఎంపీపీ రాములమ్మను అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

చెన్నేకొత్తపల్లి: మండల పరిషత్ ఉపాధ్యక్షురాలుగా ఓబుగారి రాములమ్మ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. వైస్ ఎంపీపీగా ఉన్న అంజలి ఎంపీపీగా ఎన్నిక కావడంతో ఎన్నిక అనివార్యమైంది. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని 13 మంది ఎంపీటీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, రాములమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వైస్ ఎంపీపీని ఎంపీడీఓ గంగావతి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి, ఎంపీపీ అంజలి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణా రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు డోలా రామచంద్రా రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణా రెడ్డి, నాయకులు ప్యాదింటి నరసింహారెడ్డి, ఎస్టీడీ శ్రీనివాస రెడ్డి, హరినాథ్ రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

మండల కో- ఆప్షన్ సభ్యుడిగా రహంతుల్లా


ప్రమాణ స్వీకారం చేస్తున్న రహంతుల్లా

తనకల్లు: మండల కో- ఆప్షన్ సభ్యుడిగా కొక్కంటిక్రాస్‌కు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు కొండకమర్ల రహంతుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఎంపీడీఓ గురువారం కో-ఆప్షన్ సభ్యుడి ఎన్నిక నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులందరూ సమావేశానికి హాజరై కో- ఆప్షన్ సభ్యుడిగా రహంతుల్లాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రహంతుల్లా చేత ఎన్నికల అధికారి సూర్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రహంతుల్లాకు డిక్లరేషన్ పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ వైవీ కౌసల్య, ఎంపీడీఓ పూల నరసింహులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

11న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

కనగానపల్లి: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో చేరేందుకు ఈ నెల 11న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రవికిరణ్ తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. పరీక్ష సమయానికి అరగంట ముందుగానే పిల్లలను స్థానిక మోడల్ స్కూల్ వద్దకు తీసుకొని వచ్చి హాల్ టికెట్లు పొందాలన్నారు.

రామగిరి: రామగిరిలోని మోడల్ స్కూల్‌లో ఆరోతరగతిలో ప్రవేశానికి ఈనెల 11న పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సర్వేశ్వరి గురువారం తెలిపారు.

ధ్యాన మందిరానికి విరాళం

బత్తలపల్లి: మండల కేంద్రంలో షిర్డీసాయిబాబా పిరమిడ్ ధ్యాన మందిరం నిర్మాణానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఆయన సతీమణి కేతిరెడ్డి సుప్రియ రూ.50వేలు విరాళం అందజేసినట్లు ధ్యాన మందిరం గురువులు మండల నాగేంద్ర, మదనాపు కొండన్న గురువారం తెలిపారు. బత్తలపల్లిలో దాతల సహకారంతో పిరమిడ్ ధ్యాన కేంద్రంను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

నేడు గడప గడపకూ...

నల్లచెరువు: మండల మేజర్ పంచాయతీ సచివాలయం-1 పరిధిలోని జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద నుంచి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ రమణారెడ్డి, సర్పంచ్ పంచరత్నమ్మ తెలిపారు.

ఇళ్ల నిర్మాణం పూర్తి చేయండి

నల్లమాడ: జగనన్న లేఅవుట్లలో చేపట్టిన ఇళ్ల నిర్మాణం సకాలంలో పూర్తిచేసి లక్ష్యాన్ని చేరుకోవాలని ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, ఎంపీడీఓ కొండన్న ఇంజినీరింగ్ సహాయకులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలపై గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సమీక్షలో వారు మాట్లాడారు. ఇళ్ల లబ్ధిదారుల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించి ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని సూచించారు. హౌసింగ్ ఏఈ వరుణ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, నాయకుడు అంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

రామగిరి: మండల కేంద్రంలో గురువారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో గడ్డివామి పూర్తిగా దగ్ధమైంది. రామగిరికి చెందిన నర్రా సుధాకర్‌కు చెందిన గడ్డివామికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. రూ.20వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

అమ్మవారికి వెండి కిరీటం


వెండి కిరీటాన్ని ఊరేగింపుగా తీసుకొస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్: పట్టణంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవపురంలో కొలువైన శ్రీ గంగమ్మ దేవతకు గురువారం వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రాయల్ తన కుటుంబ సభ్యులతో కలిసి వెండి కిరీటాన్ని బహూకరించారు. రూ.30 వేలతో ఈ కిరీటాన్ని తయారు చేయించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు.

పథకాలను వినియోగించుకోండి


గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: పట్నం గ్రామంలో గురువారం శ్రీచైతన్య గ్రామ సంఘం ఆధ్వర్యంలో సోషియల్ మొబిలైజేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు ర్యాలీ నిర్వహించారు. కదిరి ఏపీఎం సూర్యనారాయణ పాల్గొని మాట్లాడారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్ఆర్ సున్నావడ్డీ, జగనన్న పాలవెల్లువ పథకాలతో మహిళలు ఉపాధి పొందవచ్చని పేర్కొన్నారు. మహిళా సంఘాలు పుస్తక నిర్వహణ సక్రమంగా చేసుకోవాలని సూచించారు.

బత్తలపల్లి ఎంపీపీగా బగ్గిరి త్రివేణి



ప్రమాణస్వీకారానికి ర్యాలీగా వెళ్తున్న ఎంపీపీ బగ్గిరి త్రివేణి, ఎంపీపీకి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

బత్తలపల్లి: బత్తలపల్లి ఎంపీపీగా వైఎస్సార్‌సీపీకి చెందిన అప్పరాచెరువు ఎంపీటీసీ సభ్యురాలు బగ్గిరి త్రివేణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశపు హాలులో మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ అధ్యక్షతన ఎన్నిక నిర్వహించారు. మొత్తం 11 మంది ఎంపీటీసీలు ఉండగా వీరిలో ఇద్దరు వివిధ కారణాలతో గైర్హాజరయ్యారు. అనంతరం ఎన్నిక నిర్వహించగా త్రివేణి ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించి డిక్లరేషన్ ఫారం అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. గత ఎంపీపీ గుర్రం వనజ రెండేళ్ల పదవీ కాలం పూర్తి కావడంతో ఒప్పందం ప్రకారం మిగతా కాలానికి సంబంధించి ఎంపీపీ త్రివేణిని ఎంపిక చేశారు. ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేసిన బగ్గిరి త్రివేణికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. తన ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యేకు ఎంపీపీ త్రివేణి కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పీటీసీ కోటి సుధ, డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణయాదవ్, కన్వీనర్ ఇందుకూరు నారాయణరెడ్డి, ధర్మవరం వైస్ ఎంపీపీ రావులచెరువు ప్రతాప్‌రెడ్డి, ధర్మవరం మున్సిపల్ వైస్ చైర్మన్ నాగరాజు, మాజీ వైస్ చైర్మన్ చందమూరి నారాయణరెడ్డి, పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ఉషారాణి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి తదితరులు ఎంపీపీ త్రివేణికి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డిని పూలమాలలతో ముంచెత్తి అభినందించారు. తహసీల్దార్ యుగేశ్వరి దేవి, ఎంపీడీఓ శ్రీదేవి, ఏపీఓ ఆదెప్ప, ఏపీఎం సుదర్శన్‌రాజు, ట్రాన్స్‌కో ఏఈ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

మిన్నంటిన సంబరాలు

ప్రమాణస్వీకారం అనంతరం ఎంపీడీఓ కార్యాలయం, బత్తలపల్లి కూడలిలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎస్ఐ శ్రీహర్ష తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సాకే పార్వతి, గజ్జల వెంగళరెడ్డి, మాజీ ఎంపీపీ గుర్రం వనజ, కోఆప్షన్ సభ్యుడు కరీంసాబ్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు సానే జయచంద్రారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కమతం ఈశ్వరయ్య, బండి వీరనారప్ప, ప్రతాప్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, కప్పల నారాయణస్వామి, అనంతరెడ్డి, వెంకటేష్, బోయపాటి సూరీ, బండి నాగభూషణ, శ్రీనివాసులు, సంద్రా రామకృష్ణ, ముసలప్ప, ఈడిగ కాశప్ప, రాజు, బగ్గిరి ఓబిరెడ్డి, వెంకటనారాయణరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సామాజిక సేవే సత్యసాయి ట్రస్టు లక్ష్యం


సత్యసాయి విగ్రహానికి పూజలు చేస్తున్న ఆర్‌జే రత్నాకర్, సభ్యులు

తాడిపత్రి టౌన్: సామాజిక సేవే తమ లక్ష్యమని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ పేర్కొన్నారు. సత్యసేవాసమితి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా తాడిపత్రి శివాలయం వీధిలో నూతనంగా రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన సత్యసాయి మందిరం, స్వామి విగ్రహ ప్రతిష్ఠ, సత్యసాయి లక్ష్మీనారాయణస్వామి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ఉచిత మహిళల టైలరింగ్ కేంద్రాన్ని గురువారం ఆయన ట్రస్టు సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆలయంలో సత్యసాయి విగ్రహానికి పూజలు నిర్వహించారు. మందిరాన్ని, సిల్క్ డెవలప్‌మెంట్ సెంటర్ గదులను ఆయన పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. సత్యసాయి సేవాసంస్థల అధ్యక్షుడు నిమిష్‌పాండే, రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షుడు రామచంద్రమూర్తి, సత్యసాయి సేవా సమితి తాడిపత్రి కోర్డినేటర్ గంగాధర్, కన్వీనర్ రత్నమయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

54.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

తాడిమర్రి: బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మండల కేంద్రంతో పాటు నిడిగల్లు, నార్శింపల్లి, శివంపల్లి, మద్దులచెర్వు తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఖరీఫ్ సీజన్ వేరుశనగ సాగుకు అనుకూలంగా వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 54.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్ఓ సౌమ్య గురువారం తెలిపారు.

ఆలయానికి విరాళం

తనకల్లు: మండల పరిధిలోని టీ. వంకపల్లి గ్రామంలోని రామాలయం అభివృద్ధికి గురువారం వైఎస్సార్ సీపీ నాయకుడు పాలెం సుధాకర్ రూ. 25 వేల విరాళం అందజేశారు. శనివారం ఆలయంలో జరిగే విగ్రహ ప్రతిష్ఠకు హాజరు కావాలని కమిటీ సభ్యుడు మహదేవారెడ్డి పాలెం సుధాకర్‌ను ఆహ్వానించారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా స్వాతి

కొత్తచెరువు: కొత్తచెరువు డిప్యూటీ తహసీల్దార్‌గా స్వాతి గురువారం బాధ్యతలు చేపట్టారు. కొత్తచెరువు మండల సీఎస్‌డీటీగా పని చేస్తున్న స్వాతికి డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి కల్పించి కొత్తచెరువు డిప్యూటీ తహసీల్దార్‌గా నియమించారు.

నేడు అగ్రి అడ్వైజరీ బోర్డు సమావేశం

కనగానపల్లి:స్థానిక వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల అగ్రి అడ్వైజరీ బోర్డు సమావేశాన్ని నిర్వహిస్తామని ఏఓ కృష్ణకుమారి తెలిపారు.

ఎంపీడీఓగా వరలక్ష్మి

ఓడీ చెరువు: ఎంపీడీఓగా వరలక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లా కౌతాళం మండలంలో ఈఓఆర్డీగా విధులు నిర్వహిస్తున్న వరలక్ష్మిని పదోన్నతిపై ఎంపీడీఓగా బదిలీ చేశారు.

27 నుంచి విద్య, వైజ్ఞానిక తరగతులు

పుట్టపర్తి టౌన్: గుంటూరులో ఈనెల 27 నుంచి 3రోజుల పాటు జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక తరగతులు జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బిల్లు కుళ్లాయప్ప పిలుపునిచ్చారు. ఈమేరకు పట్టణంలో సీపీఐ కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేశారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ


అమడగూరు: మండల తహసీల్దార్‌గా వెంకటరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

పుట్టపర్తి టౌన్: గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేసులు, జిల్లా కార్యదర్శి సాంబశివ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఈశ్వరయ్య ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు.

పేర్ల నమోదు చేసుకోండి

కదిరి అర్బన్: కదిరి మున్సిపాల్టీ, రూరల్ పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు హరితస్నేహం సంస్థ ఆధ్వర్యంలో మెమెంటో, నగదు బహుమతులు అందజేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుల రాయసం హరిప్రసాద్ గురువారం తెలిపారు. ఈ నెల 12లోగా తమ పేర్లను 9441387357 సెల్ నంబరుకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలన్నారు.


హార్థిక శుభాకాంక్షలు
శ్రీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారు
MLA, ధర్మవరం
సిద్ది రాజేష్
పట్టణ చేనేత ప్రముఖ వ్యాపారవేత్త
శ్రీ కాచర్ల అంజి
నేత
శ్రీమతి కాచర్ల లక్ష్మి గారు
మున్సిపల్ చైర్‌పర్సన్, ధర్మవరం
ధర్మవరం మున్సిపల్ చైర్‌పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసిన శుభసందర్భంగా
మా మిత్రుడు శ్రీ కాచర్ల అంజి గారి సతీమణి
శ్రీమతి కాచర్ల లక్ష్మి గారికి హార్థిక శుభాకాంక్షలతో... మీ మిత్రబృందం
శంకర్ యుగంధర్
నేత
చింతా మారుతి
35వ వార్డు కౌన్సిలర్
చెలిమి పెద్దన్న
1వ వార్డు కౌన్సిలర్
శంకర్ తేజ
3వ వార్డు కౌన్సిలర్
బొమ్మిశెట్టి బాలరాజు
నేత
చింతా వెంకటేష్
నేత
పామిశెట్టి రమణ
నేత
చింతా వాసు
నేత
క్రిష్ణ డెకరేషన్
శీలా విజయ్
నేత
బ్యాళ్ల నరసప్ప
కాష్ఫల నాగభూషణ
నేత


హార్థిక శుభాకాంక్షలు
మా మిత్రుడు, స్నేహశీలి, నిగర్వి
శ్రీ కాచర్ల అంజి గారి సతీమణి
శ్రీమతి కాచర్ల లక్ష్మి గారు
ధర్మవరం మున్సిపల్ చైర్‌పర్సన్ గా
ఎన్నికైన శుభసందర్భంగా వారికి
మా హృదయపూర్వక
శుభాకాంక్షలు.
మీ మిత్రబృందం
శ్రీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారు
MLA, ధర్మవరం
శ్రీ కాచర్ల అంజి
నేత
శ్రీమతి కాచర్ల లక్ష్మి గారు
మున్సిపల్ చైర్‌పర్సన్, ధర్మవరం
Sree Rukmini
SILK EMPORIUM
రుక్మిణి శిల్క్ ఎంపోరియం
ధర్మవరం
సిద్ది రాజేష్
దాసరి నారాయణస్వామి
గుండా రామసుబ్బయ్య
పుట్లూరు రాజు
మామిళ్ల ప్రసాద్
వల్లం లక్ష్మీపతి
శాగా మురళి
ఓంకార్ శీనా
రంగా దేవరాజ్
చింతా బాలక్రిష్ణ
దాసరి నాగభూషణ
గంధికోట రాఘవ రెడ్డి
బీరే కేశవ
ధర్మవరం